వినుమీ సంసారం బను
వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే
దనఁ బొందెడు వానికి వి (1.131)
ష్ణుని గుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా

పోతన భాగవతం

పద్యం 9

నిగమములు వేయుఁ జదివిన
సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్
సుగమంబు భాగవతమను (1.61)
నిగమంబుఁ బఠింప ముక్తి నివసనము బుధా

లలిత స్కంధము కృష్ణమూలము, శుకాలాపాభిరామంబు, మం
జులతా శోభితమున్, సువర్ణ సుమన స్సుజ్ఞేయమున్, సుందరో
జ్జ్వలవృతంబు, మహాఫలంబు, విమల వ్యాసాల వాలంబునై
వెలయున్, భాగవతాఖ్య కల్పతరు వుర్విన్ సద్విజ శ్రేయమై.

(1.22)

(ఖాళీలో/వెనుక పద్యమును మరల వ్రాయుము/Use space to write padyam again)

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదులకు వశంబుగాక చితంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు (1.58)

పదములు

(పద్యమునుండి కొన్ని ముఖ్యమైన/కష్టమైన పదములను వ్రాయుము.
Write in the box important/difficult words from padyam.)

సాధన

సోమ (Mon)

1	2	3	4	5	6	7	8	9	10

మంగళ (Tue)

1	2	3	4	5	6	7	8	9	10

బుధ (Wed)

1	2	3	4	5	6	7	8	9	10

గురు (Thu)

1	2	3	4	5	6	7	8	9	10

శుక్ర (Fri)

1	2	3	4	5	6	7	8	9	10

(సాధన చేసిన ప్రతిసారి గుర్తు పెట్టుము. *Tick every time you practice.)*

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వనివలన నేర్పడు.... అతనిఁ గోరి చింతించెద (1.34) పలికెడిది భాగవతమఁట, పలికించెడి వాడు... (1.18)

ధనము వీథిఁబడిన దైవవశంబున, నుండుఁ బోవు మూలనున్ననైన, నడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు (7.49) నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము... (1.249)

ఎఱుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయందగుఁ; గాలక్రమంబున సుఖ దుఃఖంబులు ప్రావృంబు లయినను హరిసేవ విడువం దగదు; (1.101) వరులెవ్వరు? దా మెవ్వరు?... (7.69)